**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 09-10-2018.**

# <u>భక్తులకు భద్రత కల్పిస్తూ భాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి</u>

**-విజయవాడ పోలీస్ కమీషనర్-**

ది.10.10.2018 నుండి ది.18.10.2018 వరకు విజయవాడ ఇంద్రకీలాద్రిపై ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా ఉత్సవాల వేడుకలకు రాష్ట్రం నలుమూలల నుండే కాకుండా వివిధ సుదూర ప్రాంతాల నుండి అమ్మవారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేయడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నగరానికి విచ్చేసే భక్తులు మరియు యాత్రికుల భద్రత దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు తావు లేకుండా నగర పోలీస్ కమీషనర్ గారి ఆధ్వర్యంలో ప్రణాళికాబద్దంగా పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది.

దసరా బందోబస్తు సందర్భంగా విధులు నిర్వహించే సిబ్బంది మరియు అధికారులకు ది.09.10.2018న ఏ.ఆర్. గ్రౌండ్స్‌లో మరియు పోలీస్ అధికారులకు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సమావేశంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు దసరా బందోబస్తుపై పలు మార్గదర్శకాలు, సూచనలు మరియు సలహాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5500 సిబ్బంది మరియు అధికారులతో భారీ బందోబస్తులు నిర్వహించే సందర్భంలో పాటించాల్సిన మార్గ దర్శకాలు, విధి నిర్వహణలో వ్యవహరించే తీరును ప్రతి ఒక్క పోలీసు అధిరాని మరియు సిబ్బంది తప్పక తెలుసుకోవాలన్నారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు మొదటిగా ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. ఇన్‌ఛార్జ్ అధికారులు అధిక రద్దీ సమయాల్లో అప్పటికప్పుడు జరిగే సంఘటనలను అంచనా వేసి, వెంటనే స్పందిస్తూ సరైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా చురుగ్గా వ్యవహరించాలన్నారు. అలాగే సిబ్బందికి ఏవైనా అనుమానాలు ఉంటే వారి ఇన్‌చార్జ్ అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు.

బందోబస్తు సందర్భంగా నిర్దేశించిన ప్రదేశంలో విధులు నిర్వహించడంతో పాటు రిలీవర్ వచ్చే వరకు పాయింట్‌ను వదలి వెళ్ళకూడదన్నారు. అలాగే బందోబస్తు విధులు నిర్వహించే సిబ్బంది, అధికారులు నిర్దేశించిన సమయానికి విధులకు ఖచ్చితంగా హాజరు కావాలన్నారు. ముఖ్యంగా మూలా నక్షత్రం, మహార్ణవమి, విజయదశమి రోజుల్లో అధిక సంఖ్యలో భక్తులు వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి ఆ సమయంలో పోలీస్ సిబ్బంది మరియు అధికారులు శ్రమగా భావించకుండా చాలా అప్రమత్తంగా క్యూలైన్లలో భక్తులకు వత్తిడి లేకుండా త్వరగా అమ్మవారి దర్శనం అయ్యే విధంగా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఉత్సవాల సందర్భంగా భక్తులతో పాటు వివిధ రకాల వ్యక్తులు వస్తుంటారని ఈ సందర్భంలో పోలీస్ సిబ్బందికి కేటాయించిన నిర్దిష్ట ప్రదేశాల్లో విధులు నిర్వహిస్తూ దొంగతనాలు, ఈవ్‌టీజింగ్ తదితర నేరాలు జరుగకుండా అదే విధంగా ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

అమ్మవారి దర్శనానికి కూలైన్లలో వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా వ్యవహరించాలని, క్యూలైన్లలో రద్దీ అధికంగా ఉండే సమయాల్లో రద్దీని క్రమబద్ధీకరించేందుకు కంపార్ట్మెంట్‌లుగా ఏర్పాటు చేసి వంతుల వారీగా భక్తులను దర్శనానికి అనుమతించాలని తెలియజేశారు. భక్తుల పట్ల గౌరవంగా ప్రవర్థించాలని, అలాగే దివ్యాంగులకు, వృద్దులకు సహాయం చేసి సౌకర్యాలు కల్పించాలని పోలీస్ కమీషనర్ గారు పిలుపునిచ్చారు. ఏదైనా అనుచితంగా ప్రవర్తించి చిన్నపాటి పొరపాటు జరిగితే భక్తులు భాదకు లోనౌతారు కాబట్టి ఆలోచన, అవగాహనతో విధులు నిర్వహించి భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, వారికి సహకరించాలని, ఏ విధమైన ఆరోపణలకు ఆస్కారం లేకుండా దేవాలయ సిబ్బంది, అధికారులు, అర్చకులు అదే విధంగా ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులతో పరస్పర సమన్వయంతో పని చేసి దసరా ఉత్సవాలు విజయవంతం చేయాలని, ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా పని చేసి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. బందోబస్తు సందర్భంగా పాటించవలసిన మార్గదర్శకాలు, నియమ నిబంధనలను తెలియజేయడంతో పాటు బందోబస్తుకు హాజరైన పోలీస్ సిబ్బంది మరియు అధికారుల సూచనలు స్వీకరించి, వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

కార్యక్రమంలో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ మరియు తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ సమావేశాల్లో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్, లా & ఆర్డర్-1 డిసిపి శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, ట్రాఫిక్ డిసిపి శ్రీ రవిశంకర్ రెడ్డి, సిఎస్‌డబ్ల్యూ డిసిపి శ్రీమతి ఉదయరాణి ఐపిఎస్, లా & ఆర్డర్-2 డిసిపి శ్రీ నవాబ్ జాన్ మరియు దసరా బందోబస్తు విధులకు హాజరైన సుమారు 4500 మంది పోలీస్ సిబ్బంది మరియు అధికారులు పాల్గొన్నారు.

---xx---